بِسْمِ اللّٰہِ الرَّحْمٰنِ الرَّحِیْمِ نَحْمَدُہٗ وَنُصَلِّی عَلٰی رَسُوْلِہِ الْکَرِیْمِ وَعَلٰی عَبْدِہِ الْمَسِیْحِ الْمَوْعُوْدِ

**హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా**

**బినస్రిహిల్ అజీజ్ ఖుత్బా జుమా సారాంశము - బైతుల్ ఫుతూహ్ - లండన్**

**దివి: 04.04.2014** **నజారత్ నష్రో ఇషాఅత్ ఖాదియాన్ తరపున**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరము హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి.

దైవ ప్రేమ గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం పలు వ్యాఖ్యానములు, ఆదేశములను నేడు నేను ప్రస్తావింతును. దైవప్రేమ, పరిచయమును అందులో వారు వివరించిరి. దైవప్రేమ పొందు రహస్యము, పద్ధతి, జ్ఞానమును కూడ వారు తెలిపిరి. వారిని విశ్వసించే మనతో వారేమి ఆశించిరి. దైవప్రేమలో మనమెలా కృషి చేయవలెను, దాని స్థాయి ఎట్లుండవలెను. ఇవన్నియు తెలిపిరి. ఈ విధముగా ప్రతి సూచన గ్రహించదగినది, ఆదర్శవంతమైనది. దైవప్రేమ అంశమును అర్థము చేసుకొని, అందులో ముందడగు వేయుటకు, ప్రగతి సాధించుటకు, మన సంస్కరణకు అతి శ్రద్ధతో వినవలసిన అవసరము గలదు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లు తెలిపిరి. ప్రేమ నాటకము, దర్శననిమిత్తం చేయునది కాదు. మానవ సహజ శక్తులలో ఇదొక శక్తి. ఒక వస్తువును ఇష్టపడి దాని వైపు ఆకర్షితుడగుట వాస్తవమైన విషయము. ప్రతి వస్తువు విశిష్టతలు అది ఉత్తమ స్థాయిలో తెలియునట్లే (చాలా స్పష్టముగా తెలియును) ఈ ప్రేమ విషయములో కూడ అది సంపూర్ణ, ఉత్తమ స్థాయికి చేరినప్పుడే స్పష్టముగా దీని ప్రత్యేకత బహిర్గతమగును. (అత్యున్నత స్థాయికి చేరును) అల్లాహ్ ఇట్లు నుడివెను. اشربوافی قلوبھم العجل గోవు ప్రేమ, పానీయము త్రాపించబడెను. నిజముగా వ్యక్తి దేనినైనా ప్రేమించినప్పుడు దానిని త్రాగును లేదా తినును. దానినే అలవర్చుకొనును. ప్రేమ ఎక్కువైన కొద్దీ ప్రేమికుని లక్షణములను అనుసరించును. తను ప్రేమించు వాని ప్రతిరూపముగా మారును. అల్లాహ్‌ను ప్రేమించు వ్యక్తి అల్లాహ్ లక్షణములకు రూపముగా మారుననునది ఒక యదార్థ రహస్యము. షైతాన్‌లో వున్న అంధకారమును షైతాన్‌ను ప్రేమించువారు పొందును. అల్లాహ్ లక్షణములను అలవర్చుకొనుట ముఖ్యము. అన్ని లక్షణములు తెలియనిదే నిజమైన జ్ఞానము కలుగదని జ్ఞానము విషయములో తెలుపబడెను. జ్ఞానము తర్వాత మానవుడు ముందుకెళ్ళుట ప్రేమ అనబడును. అల్లాహ్ లక్షణములను అనుసరించినప్పుడే ప్రేమ సంపూర్ణమగును. తెలుసుకొనుటయే గాక అనుసరించవలెను. అల్లాహ్ గుణములను అలవర్చుకొన్నప్పుడు అల్లాహ్ కాంతి లభించును.

అల్లాహ్ విధేయులు 3 రకాలుగా నుందురు. అల్లాహ్ కనిపించడు, వస్తువులు కనిపించును. అందుకే అల్లాహ్ మేలును గుర్తించని వారొక రకము. (అల్లాహ్ తెరచాటున గలడు. మానవ రూపములో కినిపించడు. ప్రాపంచిక వస్తువులు కనిపించుచున్నవి. వ్యక్తి వాటిని తెలుసుకొనును, భావించును. ఈ ప్రాపంచిక వస్తువులు కనిపించును కాని వాటిని పుట్టించిన అల్లాహ్ కనిపించడు. అందుకే ఈ ప్రపాంచిక వస్తువులను మానవుడు ప్రేమించును. వీరు మూడు రకాలలో గలరు. కొందరు వీటిని గమనించరు, అల్లాహ్ ఉపకారములను శ్రద్ధతో చూడరు. ఎందుకనగా అతడు తెరచాటున వుండగా ఇవి కనిపించుచున్నవి. మరల ఇట్లనిరి) ఉపకారముల

ఉన్నతము వలన కలగవలసిన ఉద్రేకము వారిలో పుట్టదు. ఉపకారి గొప్ప మేలును ఆలోచించినప్పుడు కలుగవలసిన ప్రేమ కూడ కలుగదు. నామమాత్రముగనే అల్లాహ్, సృష్టి హక్కులను విశ్వసింతురు (అల్లాహ్ ఉపకారమును నమ్మరు. కాని అందరితో పాటు ముస్లిం అయినందుకు అల్లాహ్ సృష్టికర్త కాగా మనము సృష్టి అని నమ్ముదురు.) అల్లాహ్ ఉపకారములను క్షుణ్ణంగా గుర్తు చేసుకొనినచో ఆ నిజమైన ఉపకారి కనిపించును. కాని వారు గుర్తు చేసుకోరు. (సాధారణముగా మేము అల్లాహ్‌ను నమ్ముతామని అందురు. కాని ప్రాపంచిక ప్రతి లబ్ధి పొందునప్పుడు అల్లాహ్ మేలును గుర్తు చేసుకోక ప్రాపంచిక మేలును, వస్తువులను గుర్తుచేసుకొందురు.) అ వస్తువులను పూజించుట వలన నిజమైన సృష్టికర్త ముఖము కనిపించదు. (ఎందుకనగా బాహ్యా వస్తువులతో మానవుడు ప్రయోజనము పొందును. అవి మానవున్ని ఆవహించుకొన్నందున ఆ వస్తువులను పుట్టించిన అల్లాహ్ ముఖము వారికి కనిపించదు. వస్తువుల పూజ సృష్టికర్త ముఖమును కనిపించకుండా చేయును) నిజమైన దాత సౌందర్యమును వారు స్పష్టముగా తిలకించు దర్శణ శక్తి లభించదు. (అనగా నిజముగా ప్రతి వస్తువు ప్రసాదించువాడు అతడే. కాని అతని సౌందర్యము బాహ్యారూపంలో కనిపించదు.) ఎందుకనగా వారి అసంపూర్ణ జ్ఞానము వస్తువుల కోరికతో మలినమైవుండును. అల్లాహ్ ఉపకారములను శ్రద్ధతో దృష్టి సారించనందున ఉపకారి ముఖమును వారు చూడలేరు. వారి జ్ఞానము మసకబారినదై యుండును. వారు తమ కష్టము, వస్తువులను నమ్ముచూ అల్లాహ్ మన సృష్టికర్త, ఆహారమునొసంగువాడని నామమాత్రముగా విశ్వసింతురు.

అల్లాహ్ శక్తిని మించి మానవునిపై భారము వేయడు. అందుకే వారు ఈ స్థితిలో వున్నంత వరకు తనకు కృతజ్ఞతలు తెలుపుట చాలని భావించును. ఇదే ఈ اِنَّ اللہَ یَاۡمُرُ بِالۡعَدۡلِ అనగా నిశ్చయముగా అల్లాహ్ న్యాయమును ఆదేశించును. (వారికి అల్లాహ్ సృష్టికర్త, పోషకుడని పూర్తిగా తెలియనందున నాలుకతో ఒప్పుకొందురు. అందుకే వారు ఏ మేరకు కృతజ్ఞత తెలుపుచున్నారో అల్లాహ్ కూడ వారితో అదే స్థాయితో వ్యవహరించును. న్యాయము దీనినే కోరును. మేము అల్లాహ్ కొరకు ఎంతో చేసినామని వారు ఊహింతురు.) కాని దీనిని మించి జ్ఞానపు మరొక స్థాయి కలదు. మేము ఇంతకు ముందు తెలిపినట్లు వస్తువులను చూడక అల్లాహ్ కృప, దయను చూడును. ఈ స్థాయిలో మానవుడు వస్తువుల తెరలను తొగించుకొని బయటికి వచ్చును. నా సాగునీరుతోనే నా పంట పండినదని, నా శక్తితోనే సఫలమైనానని లేదా ఒకని మేలుతో నా పని పూర్తయినదని, మరొకని సహకారముతో ప్రమాదము నుండి తప్పించుకున్నానని ఊహించుట అసత్యమైన మాటలు. ఒకే ఉనికి, ఒకే శక్తి, ఒకే ఉపకారి, ఒకే హస్తము కనిపించును. అప్పుడు మానవుడు వస్తువులను కాక స్పష్టముగా అల్లాహ్ ఉపకారములను చూడును. ఈ దర్శణము ఎట్లుండుననగా ప్రార్థన చేయునప్పుడు అల్లాహ్‌ను అదృశ్యముగా పొందదు. అల్లాహ్‌ను తన ముందున్నట్లే ప్రార్థించును. ఈ ప్రార్థనే పవిత్ర ఖురాన్‌లో **"ఇహ్సాన్"** అనబడెను. స్వయాన ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బుఖారి, ముస్లింలో "ఇహ్సాన్" అనిరి. ఈ స్థానము తర్వాత మరో స్థానము బంధుమిత్రులది. దీని వివరణ ఇట్లు గలదు. ఒక కాలము వరకు మానవుడు వస్తువులను కాక అల్లాహ్ ఉపకారములను చూచి, అల్లాహ్‌ను హాజరుగా భావించి ప్రార్థన చేసిన ఫలితముగా అల్లాహ్‌తో ప్రత్యేక సంబంధము ఏర్పడును. ఎందుకనగా వరుసగా మేలు చేసిన ఉనికి గురించి ఈ ప్రభావము ఏర్పడును. (అనగా మేలు చేసిన వారి గురించి ఈ ఫలితము ఏర్పడును) అనంత ఉపకారములు చేసిన వాని గురించి క్రమేణ అతని విశిష్ట ప్రేమ స్థిరపడును. ఈ పరిస్థితిలో మేలు వలన మాత్రమే అతడు ప్రార్థన చేయడు. ఒక పసిపాపకు తన తల్లితో ప్రేమ ఏర్పడునట్లే దైవ ప్రేమ అతనిలో కలుగును. అప్పుడు అతడు అల్లాహ్‌ను చూడడమే కాక నిజమైన ప్రేమికుల వలె

ఉత్సాహము కూడ పొందును. స్వార్థములన్నియు అంతమై స్వంత ప్రేమ అతనిలో కలుగును. దీనినే అల్లాహ్ బంధుమిత్రుల స్థానముగా పేర్కొనెను. దీనినే అల్లాహ్ ఈ సూక్తి فاذکرواالله کذکرکم اباءکم اواشد ذکرا లో ప్రస్తావించెను.

సంక్షిప్తముగా అల్లాహ్ ان الله یأمر بالعدل والاحسان وایتائ ذی القربی లో మానవ జ్ఞానపు మూడు దశలను వివరించెను. మూడవ దశను స్వంత ప్రేమగా అభివర్ణించెను. ఈ ప్రేమలో స్వార్థములన్నియు ఆహుతైపోవును. ఒక సీసా అత్తరుతో నిండునట్లే హృదయము ప్రేమతో నిండును. ومن الناس من یشری نفسه ابتغاء مرضات الله والله رءوف بالعباد లో ఈ స్థాయి వివరించబడెను. అనగా విశ్వాసులలో కొందరు అల్లాహ్ ప్రీతి కొరకు తమ ప్రాణాలను విక్రయింతురు. అల్లాహ్ ఇటువంటి వారినే కనికరించును. మరల ఇట్లు తెలిపెను. بلی من اسلم وجهه لله وهو محسن فله اجره عند ربه ولاخوف علیهم ولاهم یحزنون అనగా కాదు కాదు వాస్తవమేమనగా తనకు తాను అల్లాహ్‌కు సమర్పించుకొనిన వాడు, మేలు చేయువాడైనచో అతని ప్రతిఫలము అతని ప్రభువు వద్ద నున్నది. వారిని భయము దరిచేరదు వారు శోకింపరు.

అల్లాహ్ సామీప్యము పొందు మార్గమును వివరించుచు వారొక చోట ఇట్లు తెలిపిరి.

ఏ బోధన ద్వారా, దేనిని అనుసరించి ఈ ప్రపంచములోనే అల్లాహ్‌ను దర్శించవచ్చునో పవిత్ర ఖురాన్ దానిని ఇట్లు బోధించును. فلیعمل عملا صالحا ولا یشرک بعبادة ربه احدا అనగా తమ ప్రభువు కలయిక గోరువాడు సత్కర్మలొనరించుచు, తమ ప్రభువు ఆరాధనలో ఎవడిని భాగస్వామిగా చేయరాదు. పీడనరహిత, దర్శన నిమిత్తం కాని కర్మలు చేయవలెను. లేనిచో నేను ఇంతటి వాడినని గర్వ పడును. లోపరహితము, సంపూర్ణమై వుండవలెను. స్వంత ప్రేమ పరిమళము రావలెను. నమ్మకము, విశ్వాసముతో నిండి, అన్యారాధన రహితమై వుండవలెను. సూర్యుడు, చంద్రుడు, ఆకాశ నక్షత్రము, అగ్ని, నీరు, భూమిని పూజించకూడదు. అల్లాహ్‌కు సమానముగా వాటిని గౌరవించకూడదు. తన ధైర్యము, కృషిని గర్వ కారణముగా నమ్మకూడదు. ఇది కూడ అన్యారాధనలో ఒక రకము. అన్ని చేసి ఏమి చేయలేదని భావించవలెను. తన విద్య, కర్మపై గర్వించకూడదు. తమను తాము మూర్ఖులు, అసమర్థులుగా భావించవెను. అల్లాహ్ ఆస్థానములో సదా సాష్టాంగమై వుండవలెను. అతని శుభమును ప్రార్థనల ద్వారా ఆకర్షించవలెను. నిరాయుధుడై, ఒక పవిత్ర, పరిశుభ్రమైన చెలిమ ముందు దప్పిక గల వానిగా నుండవలెను. అతి కష్టము, కృషితో ఆ చెలిమ వద్దకు చేరెను. తన పెదవులను ఆ చెలిమతో ఆనించి పుష్టిగా త్రాగునంత వరకు వదులకూడదు.

విశ్వాసి నిజమైన ప్రేమికునిగా నుండును. అతడు తన ప్రేమలో సత్యుడై వుండును. తన ప్రేమికుడు అల్లాహ్ కొరకు సంపూర్ణ విశ్వాసము, ప్రేమ కలిగి ప్రాణమిచ్చు ఉత్సాహము కలిగి వుండును. భీతి, స్థిరత్వము కలిగి అతని ఆస్థానములో నుండును. ప్రపంచములోని ఏ ఆనందము అతనికి ఆనందముగా నుండదు. అతని ఆత్మ దైవప్రేమలోనే పెరుగును. ప్రేమికుని విస్మరణను చూచి భయపడడు. అటు వైపు నుండి మౌనము, నిర్లక్ష్యము చూచి ఎప్పుడు అధైర్యపడడు. సదా అతని ప్రేమలో ముందుకే వెళ్ళును. హృదయవేదన దిన దినము పెరుగును. ఈ రెండు విషయములు అనగా దైవప్రేమలో లీనమగుట, ఆ ప్రేమలో స్థిరత్వము కలిగి నుండుట తప్పనిసరి. ప్రేమికుని వైపు నుండి మౌనము, నిర్లక్ష్యము ఎదురైనను బాధపడడు. రెండు ప్రేమలు అనివార్యము. అనగా అల్లాహ్ ప్రేమ, అతని మానవుల హితం, కష్టమును తొలగించుటకు ఆరాటం కలిగి వుండవలెను. అతని సహాయమునకు కలత కలుగవలెను. అల్లాహ్‌తో ప్రేమ సంపూర్ణమై, స్థిరత్వము కలిగియున్నచో అది మానవున్ని అల్లాహ్‌తో కలుపును. ప్రభువేతర వాటిని మరచిపోయి, అల్లాహ్ ప్రేమలో లీనము కానంత వరకు ప్రమాదములో

పడే అవకాశముండును. దైవేతర శక్తుల నుండి దూరము కానంత వరకు అల్లాహ్ సంతోషమును పొందుట అసాధ్యమే. తల్లి తన సంతానము కొరకు అనురాగము కలిగినట్లే మానవుల పట్ల అనురాగము కలిగి వుండవలెను. అల్లాహ్ ప్రేమికుడిగా నున్న నిజమైన విశ్వాసి దైవేతరుల నుండి సంబంధము తెంచుకొని మానవులతో సత్సంబంధము ఏర్పరచుకొనును. అల్లాహ్ ఉనికి, గొప్పదనముపై ఎంత వరకు విశ్వాసముండునో అంతే అల్లాహ్‌తో ప్రేమ, భయముండునను విషయము పూర్తిగా సత్యము. లేనిచో అశ్రద్ధ వలన నేరములపై ధైర్యము కలుగును. అల్లాహ్‌తో ప్రేమ, భయము అను రెండు విషయములతోనే పాపములు ఆహుతైపోవును. ఏ వస్తువుతో భయపడునో ఆ వస్తువుతో దూరముండునను విషయము విధితమే. ఉ॥ అగ్నిలో చేయి పెట్టినచో కాలునను విషయము తెలిసినందున అగ్నిలో చేయి పెట్టడు. లేదా ఫలానా దారిలో సర్పమున్నదని తెలిసినచో ఆ దారిలో వెళ్ళడు. పాపపు విషము అతన్ని అంతము చేయునని నమ్మకమున్నచో, అల్లాహ్ గొప్పదనముతో భయముండి, అల్లాహ్ పాపమును ఇష్టపడడని, పాపము వలన శిక్షించునని నమ్మకమున్నచో పాపముపై అతడికి ధైర్యము కలుగదు. శవము వలె భూమిపై నడుచును. అతని ఆత్మ ఎల్లప్పుడు అల్లాహ్ ఆస్థానములో నుండును.

మరల ఇట్లు నుడివిరి. మానవుడు అల్లాహ్ ప్రేమాగ్నిలో పడి తమ ఉనికిని మొత్తం కాల్చు కొనినప్పుడు ఆ ప్రేమ మరణమే అతనికి నూతన జీవితము ప్రసాదించును. ప్రేమ కూడ ఒక అగ్ని అని, పాపము కూడ ఒక అగ్ని అని మీరు అర్థము చేసుకోలేరా ? ఈ దైవప్రేమ అగ్ని పాపపు అగ్నిని భసము చేయును. ఇదే మోక్షమునకు పునాది.

అల్లాహ్ ప్రేమను ఏ విధముగా మన హృదయాలలో కలిగించుకోవలెనో వారు వివరించిన ఒక ఉదాహరణను మీకు తెలిపెదను. ప్రతి వస్తువుపై శక్తిగల వాడైన ఒక అల్లాహ్ వున్నాడని తెలియని వాడు ఎంత దుష్టుడు. మన స్వర్గము మన దేవుడు. మన అద్భుత మధురములు మన దేవునిలోనే గలవు. ఎందుకనగా మేము అతన్ని చూచితిమి. ప్రతి సౌందర్యము అతనిలో పొందితిమి. ఈ ధనము తీసుకోదగినది కాని ప్రణామిచ్చినచో లభించును. ఈ వజ్రము కొనదగినది కాని సర్వ ఉనికిని కోల్పోయినచో లభించును. ఓ దౌర్భాగ్యులారా! ఈ చెలిమ వైపు పరుగెత్తుము ఇది మీ దాహమును తీర్చును. ఇది జీవితపు చెలిమ మిమ్ములను రక్షించును. నేనేమి చేయుదును. ఏ విధముగా ఈ శుభవార్తను హృదయాలలో నాటెదను. మీకొక దేవుడున్నాడని ప్రజలు వినుటకు ఏ డప్పుతో నేను సాటింపు చేయుదును. చెవులు తెరుచుకొని వినుటకు ఏ చికిత్స చేయుదును. మీరు దేవుని వారైనచో అల్లాహ్ మీ వాడేనని నమ్ముము. మీరు నిద్రించునప్పుడు అల్లాహ్ మీ కొరకు జాగారము చేయును. మీరు శత్రువునిని గుర్తించకున్నను అతడు కనిపెట్టి, అతని కుట్రను భంగము చేయును. మీ దేవునిలో ఏ ఏ శక్తులు గలవో మీకింకా తెలియదు. మీకు తెలిసినచో మీరు ప్రపంచము కొరకు తీవ్ర బాధపడిన రోజు రాదు. ఒక నిధి గల వ్యక్తి ఒక్క పైస వృథా అయినచో ఏడ్చి, శోకించి, ప్రాణమొదులునా! మీకు ఆ నిధి అనగా అల్లాహ్ మీ ప్రతి అవరమును తీర్చునని మీకు తెలిసినచో మీరు ధైర్యము కోల్పోవుదురా! దేవుడు ఒక ప్రేమ పూర్వక నిధి. అతన్ని గౌరవించుము. మీ ప్రతి అడుగున అతడు మీ సహాయకుడు. అతను లేనిదే మీరు, మీ సాధనాలు, ప్రణాళికలు శూన్యము. పూర్తిగా వస్తువులను నమ్ముకున్న ఇతర జాతులను అనుసరించకుము. సర్పము మట్టిని తినునట్లే అవి నీచమైన వస్తువుల మట్టిని తినినవి. గద్దలు, కుక్కలు శవమును తినునట్లే అవి కూడ శవమును తినును. అవి దేవుని నుండి చాలా దూరమైనవి. మానవ జాతిని పూజించెను. పందిని తినెను, మద్యమును నీరులాగా ఉపయోగించెను. హద్దులు దాటి వస్తువులపై పడి, దేవునితో శక్తి యాచించనందున అవి మరణించినవి.

ఒక గూటి నుండి పావురము ఎగిరిపోయినట్లే ఆకాశ ఆత్మ వారి నుండి దూరమయ్యెను. వారిలో ప్రపంచ ప్రేమ కుష్ఠి గలదు. అది వారి అంతర్గత అవయవములను అంతము చేసెను. కావున మీరు ఆ కుష్ఠితో భయపడుము.

మరల వారిట్లు తెలిపిరి.

మీరు ఆ దేవున్ని గుర్తించుటకు చాలా ప్రయత్నము చేయుము. అతన్ని పొందుట సంపూర్ణ మోక్షము, ఆనందము. సహృదయము, ప్రేమతో అన్వేషించిన వానికే అతడు లభించును. అతనికి అంకితమైన వానిపైనే అతడు ప్రత్యక్షమగును. పవిత్ర హృదయములే అతని సింహాసనము. అబద్ధము, దూషణము, ఆరోపణలతో పవిత్రమైన నాలుకలే దైవవాణి స్థలములు. అతని సంతోషములో అంతమగువాడే అతని మహిమలు ప్రత్యక్ష్యమగు ప్రదేశము.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం మనలో చూడవలెనని కోరిన ఈ ప్రామాణికములను పొందుటకు అల్లాహ్ మనకు అనుగ్రహము కలిగించుగాక! సంపూర్ణముగా అల్లాహ్‌ను ఆరాధించు, అతన్ని ప్రేమించువారము గాక! అతని ప్రేమను పొంది మన జీవిత భాగము చేసుకొని, అతని సంతోష స్వర్గములో చేరువారము గాక! (ఆమీన్)